క్లుప్తంగా

అంగుళం సుద్దముక్కపై గౌతమ బుద్ధుని ప్రతిమ



కోదాడఅర్బన్ : బుద్ధ పూర్ణమి, బుద్ధుని జయంతిని పురస్కరించుకుని కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు వెగ్గళం నరేష్ చారి శుక్రవారం అంగుళం సుద్దముక్కపై బుద్ధుని ప్రతిమను ఆవిష్కరించి మరోసారి తన కళాత్మకతను చాటుకున్నారు. గతంలో నరేష్ చారి అనేక సూక్ష్మ కళాఖండాలను ఆవిష్కరించి జాతీయ స్థాయి పురష్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా నరేష్‌చారిని పలువురు అభినందించారు.

రెయిన్ పరిశ్రమలో గోశాల ప్రారంభం

మేళ్లచెరువు : మండలంలోని రామాపురం పరిధిలో గల రెయిన్ సిమెంట్ పరిశ్రమలో శుక్రవారం జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా గోశాలలో సీలింగ్ ప్యాన్‌లు, దాణా అందించే మిషన్, గోవులను శుభ్రపరిచే యంత్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యులు, పరిశ్రమ జీఎం గురప్ప తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం.. చర్చనీయాంశం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఉస్మానియ మసీద్ కాంప్లెక్స్‌లోని ఒక దుకాణాన్ని అమ్మకం, పేరు మార్పిడి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఒక కరపత్రాన్ని ఆ మసీద్‌కు నాలుగు వైపుల గోడలకు అంటించారు. ఈ విషయంలో కోదాడ, హుజూర్‌నగర్‌కు చెందిన ఇరువురు వ్యక్తులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఆ కరపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయం స్థానిక వాట్సాప్ గ్రూప్‌ల్లో చక్కర్లు కొట్టడం చర్చనీయాంశమైంది.

రాంచందర్‌నాయక్ పరామర్శ



బద్యానాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

పాలకవీడు : మండలంలోని శూన్యపహాడ్ గ్రామానికి చెందిన రమావత్ బద్యానాయక్ మృతి చెందారు. శుక్రవారం గిరిజన ఆర్థిక సహకార సంస్థ లిమిటెడ్ (ట్రైకార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ గ్రామానికి చేరుకుని బద్యానాయక్ కుమారులు శంకర్‌నాయక్, సైదానాయక్‌లను పరామర్శించారు. ఈ సందర్భంగా బద్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తులసిరాంనాయక్, మురళి, ఊద్యానాయక్, నరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కుట్రను ఐక్యంగా ఎదుర్కోవాలి

మఠంపల్లి : మండలంలోని యాతవాకిల్లలో మేడే వారోత్సవాలలో భాగంగా శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఎర్ర జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి అమరారావు పున్నయ్య మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ రద్దు చేయాలనే కుట్రను ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి నాగయ్య, లాల్యా, మహబూబ్‌సుబాని, గురువయ్య, జమాల్, శ్రీను, ఉపేందర్, రాజు, మదారు, మల్సూరు తదితరులు ఉన్నారు.

అన్నదానం

హుజూర్‌నగర్ : తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గెల్లి రవి, ఓరుగంటి నాగేశ్వరరావు, సాయిబాబ, భాస్కర్, నాగరాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామారావు ఆశయాలు సాధించాలి



రామారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గరిడేపల్లి : విప్లవ సంస్కృతి అరుణోదయ వ్యవస్థాపకుల్లో ఒకరైన అరుణోదయ రామారావు ఆశయ సాధనకు ప్రతి కళాకారుడు కృషి చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకుడు గుండు నగేష్ ఆదూరి అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిదండలో అరుణోదయ రామారావు నాల్గొవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకరావు, అంజయ్య, లింగయ్య, బ్రహ్మయ్య, దాసు, నాగయ్య, సువార్త, కామళ్ల జయమ్మ, సంతోష, సావిత్రి ఆచారి, ఎల్లమ్మ, నాగమణి, అధ్యక్షుడు కామళ్ల నవీన్, ఆదూరి రామారావు, నాగేశ్వర్‌రావు, శ్రీను తదితరులు ఉన్నారు.

మామిడి రైతు కుదేలు

- అకాల వర్షాలకు రాలిన కాయలు
- కోదాడ డివిజన్ పరిధిలో 3165 ఎకరాల్లో పంట నష్టం
- ఆదుకోవాలని రైతుల వేడుకోలు



కాపుగల్లులో ఇటీవల ఈదురుగాలులకు రాలిన మామిడి కాయలు

కోదాడరూరల్ : ఇటీవల కురిసిన అకాల వర్షాలతో మామిడి రైతులు కుదేలయ్యారు. ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో చెట్లపై నుంచి మామిడి కాయలు నేలరాలి రైతులు నష్టపోయారు. అయితే మామిడి డిసెంబర్, జనవరిలో పూత ప్రారంభమై ఫిబ్రవరి, మార్చి నుంచే దిగుబడి రావాల్సి ఉండగా, ఈ ఏడాది పూత మార్చిలో వచ్చింది. అదికూడా సరిగ్గా లేకపోవడంతో 50 శాతం మాత్రమే మామిడి కాసింది. దీంతో కాసిన కొద్ది కాయలు పది రోజులుగా వీస్తున్న భారీ ఈదురుగాలులకు రాలిపోయాయి. దీంతో మామిడి రైతులు, కౌలు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తే అకాల వర్షాలు నట్టేట ముంచాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ఏడాది దిగుబడి లేక, ఒక్కో ఏడాది అకాల వర్షాలు కురుస్తుండడంతో మామిడి సాగుపై ఆశలు సన్నగిల్లుతున్నాయని అంటున్నారు. కాగా కోదాడ డివిజన్‌లో 5200 ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నాయి. ఇటీవల వచ్చిన గాలిదుమ్ములకు 3165 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు ఉద్యానవన అధికారులు ప్రాథమిక అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపారు.

కౌలు రైతులకు భారీ నష్టం..

మామిడి కౌలు రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారు. గత ఏడాది వరకు ఎకరాకు రూ.35 నుంచి రూ.40 వేల వరకు కౌలు ఉంది. ఈ ఏడాది మాత్రం చెట్టు సంవత్సరాలను బట్టి రూ.50 నుంచి రూ.60 వేల వరకు పెంచారు. దీంతో ఉన్న దానిలో 50 శాతం కాయలు పడగా ఆ కాయాల్లో కూడా 40 శాతం గాలిదుమ్ములకు రాలిపోయాయి. కౌలు రేట్లు కూడా రాని పరిస్థితి ఉందని ఈ ఏడాది తీవ్రంగా నష్టపోవాల్సిందేనని వారు ఆందోళన చెందుతున్నారు. బీమాపై అవగాహన లేకపోవడం, వేల రూపాయలు పంట బీమా కట్టిన రైతులకు పంట నష్టపోయినపుడు నష్టపరిహారం రాకపోవడంతో ఎవరు కూడా బీమా కట్టడం లేదని రైతులు అంటున్నారు. గతంలో చాలా మంది రైతులు కోదాడ ప్రాంతంలో బీమా కట్టిన వారికి రాలేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి



20 ఎకరాల మామిడి తోటను కౌలుకు తీసుకున్నాను. ఎకరానికి రూ.50 వేల చొప్పున కౌలుకి రూ.10 లక్షలు, పెట్టుబడి రూ.6లక్షల పెట్టాను. మొన్న వీచిన గాలిదుమ్ములకు ఉన్న కొద్ది కాయలు కూడా రాలిపోయాయి. ఎకరాకు రూ.50 వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి కౌలు రైతులను ఆదుకోవాలి.

– బాలెబోయిన రాజు, కాపుగల్లు, కౌలు రైతు

మామిడి సాగుపై ఆశలు సన్నగిల్లుతున్నాయి



పది ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నాం. గాలిదుమ్ములకు తోటలో ఉన్న కాయలు రాలిపోయాయి. గతకొన్ని సీజన్‌లుగా ఏదో ఒక విధంగా నష్టపోతున్నాం. దీంతో మామిడి తోటలపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే తోటలను తీసేయక తప్పదనిపిస్తుంది. నష్టపరిహారం రాకపోవడంతో బీమా కట్టడం లేదు.

– ఇర్ల సీతారాంరెడ్డి, గణపవరం, రైతు

కేసీఆర్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణలో ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని కోనాయిగూడెం గ్రామంలో శ్రీకనకదుర్గ, అంకమ్మ దేవతల ఆలయాల నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామ దేవతలు కొలువై ఉన్న గ్రామాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సీఎం కేసీఆర్ చిన్న గ్రామాల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సోమిరెడ్డి లక్ష్మీవెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ముల్కపల్లి విజయ రవి, పార్థసారధి, వెలిదండ సర్పంచ్ ఆదూరి పద్మకోటయ్య, గురువయ్య, వీరస్వామి, వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

బస్టాండ్ పునరుద్ధరణ పనుల పరిశీలన

హుజూర్‌నగర్ : పట్టణంలోని కొత్త బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సుల రాకపోకలు సాగించేందుకు బస్టాండ్‌లో చేపట్టిన పునరుద్ధరణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత వ్యక్తులను ఆదేశించారు. కార్యక్రమలో నాయకులు గెల్లి రవి, వెంకటరెడ్డి, గురువయ్యగౌడ్, ప్రదీప్, నవీన్‌రెడ్డి తదితరులున్నారు.



హుజూర్‌నగర్‌లో కొత్త బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా సురేందర్

హుజూర్‌నగర్(చింతలపాలెం) : యూత్ కాంగ్రెస్ చింతలపాలెం మండల ప్రధాన కార్యదర్శిగా చింతిర్యాల సురేందర్ నియమితులయ్యారు. ఈమేరకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కె.మహేష్ శుక్రవారం సురేందర్‌కు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, నాయకులు, సౌమ్య, నాగేశ్వరరావు, రాజు, నాగార్జున, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరులో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చిలుకూరు : కొత్త చిలుకూరులో బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో ఉదయం సుప్రభాత సేవ, గోపూజ, యాగశాల ప్రవేశం, అగ్నిమథనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు జంటలు పీటలపై కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి విగ్రహాలకు జలాధివాసము నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు విగ్రహాలకు జలాభిషేకం చేశారు. కాగా శనివారం రెండు రోజు బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతరాజు విగ్రహాల గ్రామోత్సవం ఉన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం విగ్రహాల ప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు, భక్తులు

ఘనంగా వైశాఖ మాస పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం వైశాఖ మాస పౌర్ణమి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, పంచామృతాలతో అభిషేకం, అలంకరణ, సహస్ర కుంకుమార్చన, ఆరగింపు, మంగళాశాసనం, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, ధర్మకర్తలు సురబీ కుషల్, అంజమ్మ, కిరణ్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కోదాడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరిచి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా కోదాడను తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని పద్మావతినగర్‌లో కోటి 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మెగా అర్బన్ పార్క్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు ఇప్పటివరకు ఒక్క పార్కు లేదని ఆ లోటును తీర్చుతూ మెగా అర్బన్ పార్కు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి వార్డులో పట్టణ ప్రకృతి వనాలను ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో డ్రెయినేజీ, సీసీ రోడ్ల పనులు కూడా అన్ని వార్డులలో పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దూరంగానే చైర్‌పర్సన్..

కాగా, పట్టణంలో శుక్రవారం జరిగిన అర్బన్ పార్క్ ప్రారంభోత్సవంలో గానీ, మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ హెల్త్ సెంటర్, కల్వర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో గానీ మున్సిపల్ చైర్మన్ కనిపించలేదు. కొంత కాలంగా ఎమ్మెల్యేకు, మున్సిపల్ చైర్‌పర్సన్‌కు మధ్య నెలకొన్ని అభిప్రాయ భేదాలతో ఆమె పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు దూరంగా ఉంటున్నారు. మున్సిపాలిటీకి రావడం కూడా తగ్గించారని, నెలలో రెండు మూడు రోజులు మాత్రమే వచ్చిపోతున్నారని అక్కడి సిబ్బంది అంటున్నారు. మున్సిపాలిటీ కార్యక్రమాలు మొత్తం కమిషనర్ ఆధ్వర్యంలోనే నడుస్తుండడంతో ఆమె కొన్ని కార్యక్రమాలకు ఒంటరిగానే వెళ్తున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కోదాడరూరల్ : ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని కొమరబండలో గల 10, 11వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులతో పాటు బస్తీ దవాఖానను ప్రారంభించి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. చెరువు అలుగుపై వంతెన నిర్మాణంతో ప్రజల సమస్యలు తీరినట్లేనన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, కౌన్సిలర్ పద్మావతిబుచ్చయ్య, రామారావు, సైదయ్య, ఉపేందర్, డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి ఉన్నారు.

చేనేత కళలను ప్రోత్సహించాలి

కోదాడఅర్బన్ : మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత హస్తకళా వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను, హస్త కళా మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మణ్, కార్తీక్, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కోట మధు, షేక్ మదార్, ఖాజా మోహినుద్దీన్, శ్రావణ్, అనంతారపు బ్రహ్మం, గంధం పాండు పాల్గొన్నారు.



కోదాడలో మెగా అర్బన్ పార్క్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడఅర్బన్ : చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించి, తిలకిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

క్రమబద్ధీకరించే వరకు ఉద్యమం ఆగదు

కోదాడరూరల్ : సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించే వరకు తమ సమ్మె ఆగదని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు వెంకటనారాయణ అన్నారు. కోదాడ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వీరబాబు, అవినాష్, కావ్య, కవిత, జీవిత తదితరులు ఉన్నారు.

చిలుకూరు : బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన నేటికీ తమను రెగ్యులరైజ్ చేయకపోవడాన్ని నిరసిస్తూ జేపీ కార్యదర్శులు శుక్రవారం చిలుకూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమను రెగ్యులరైజ్ చేసేవరకు ఉద్యమం ఆగదన్నారు. కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అశోక్ వర్మ, సారిక, గ్రామ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రామారావు, శోభన్‌బాబు, కార్తిక్, కవిత, నవీన్, అవినాష్‌రెడ్డి, అంజయ్య, ప్రవళిక, సౌమ్య, ఆకాంక్ష, రాము తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

మునగాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరావు కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న జేపీఎస్‌లకు శుక్రవారం సీపీఎం తరపున ఆయన సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో జేపీఎస్‌ల సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.సతీష్, దేవిరెడ్డి వీరారెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.రజిత, జె.సుధాకర్, బ్రహ్మారెడ్డి, అజయ్, నాగరాజు, అనిత, కవిత పాల్గొన్నారు.

నడిగూడెం : పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు కాసాని రాంబాబు, మల్లేపల్లి కళ్యాణ్, జూనియర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎనిమిదవ రోజు సమ్మె

హుజూర్‌నగర్‌రూరల్ : ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ హుజూర్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు చేపట్టిన శాంతియుత నిరసన దీక్ష శుక్రవారం ఎనిమిదవ రోజుకు చేరింది. కార్యక్రమంలో జేపీఎస్‌లు బొమ్మగాని నరేష్, మేకల శేఖర్, ఐతగాని నాగమణి, బాల్దూరి ఇందిరా, మాతంగి రేణుక, గుండెపంగు సుస్మిత, సునిత, కపిల్ పాల్గొన్నారు.



చిలుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ కార్యదర్శులు



నడిగూడెంలో కార్యదర్శులకు మద్దతు తెలుపుతున్న కిషోర్

ఘనంగా అన్నమాచార్య జయంతి

నేరేడుచర్ల : తెలుగు వాగ్గేయకారుడు, పదకవిత పీతామహుడు, సమతావాది తాళ్లపాక అన్నమాచార్య జయంతిని శుక్రవారం నేరేడుచర్ల అన్నమయ్య బావవాహిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నమాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య సంకీర్తలను ఆలపించిన వాయిద్య బృందం సభ్యులు ఎస్‌కే బులిసాయబ్, అవుల కృష్ణ, షేక్ ఖాసీంలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డు ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి- సుకథ దంపతులు, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు శ్రీనివాస్‌రావు, కృష్ణయ్య, నర్సింహరావు, రామస్వామి, నటరాజ్, గోపాలకృష్ణ, కోటేశ్వర్‌రావు, కిషన్, ప్రసాద్, అరుణ, వెంకటేశ్వర్లు, అర్చకులు శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో గల దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్రలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం కావడంతో భక్తులు ఆలయం వద్ద నుంచి దాదాపు కిలోమీటర్ మేర క్యూ లైన్ కట్టారు. దీంతో దర్శనానికి గంటకు పైగా సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఎర్రవరంలో స్వయంభు వెలసిన స్వామివారికి ఇంకా ఆలయం కూడా నిర్మించలేదు. అయినా భక్తులు పెద్దసంఖ్యలో వస్తున్నారు. అయితే గత మార్చి నెలలో రూ.6 కోట్ల విరాళాలతో స్వామివారికి ఆలయం నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. ఇక ఈ స్వామివారిని దర్శించుకుని మొక్కుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. దీంతో కేవలం రెండు నెలల వ్యవధిలో శుక్రవారమే కాకుండా ఇతర దినాల్లో వేల సంఖ్యలో భక్తులు ఇక్కడికి వస్తున్నారు. కోదాడ ప్రాంత ప్రజలు, భక్తులే కాకుండా ఖమ్మం, నిజామాబాద్, హైదరాబాద్, పక్కనే ఉన్న ఏపీలోని కృష్ణ, గుంటూరుతో పాటు ఇతర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో స్వామి దర్శనానికి తరలివస్తున్నారు. కాగా ప్రతి శుక్రవారం హుండి ఆదాయం రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. మార్చిలో జరిగిన శంకుస్థాపన నుంచి నేటి వరకు కేవలం రెండు నెలల్లోనే హుండీ ఆదాయమే రూ.80 లక్షలు వచ్చినట్లు తెలిపారు. మొదట అనుకున్న దాని కంటే భక్తుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండటంతో ప్రస్తుతం ఉన్న స్థలం భవిష్యత్‌లో సరిపోదనే ఆలోచనతో 7 నుంచి 10 ఎకరాల స్థలం కొనేందుకు గ్రామస్తులు సిద్ధమవుతున్నారు.



స్వామివారి దర్శనానికి బారులుదీరిన భక్తులు

కనుల పండువగా స్వామివార్ల కల్యాణం



మేళ్లచెరువు : వేణుగోపాలస్వామి కల్యాణంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకులు



మునగాల : మాధవరంలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

మునగాల : మండలంలోని మాధవరం గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కోదాటి రమణారావు, కాపర్తి మణికంఠకుమార్‌లు స్వచ్ఛందంగా ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శాఖమూడి సత్యనారాయణ, సభ్యులు యలక లక్ష్మారెడ్డి, బూసిగంపల సైదులు, మిర్యాల సైదులు, ముత్యాలమ్మ, ఎంపీపీ ఎలక బిందు, సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామపెద్దలు సత్యనారాయణ, రామకృష్టారెడ్డి, పూర్ణచందర్‌రావు భక్తులు పాల్గొన్నారు.

రేపూరులో వేణుగోపాలస్వామి కల్యాణం..

మేళ్లచెరువు : మండలంలోని రేపూరు గ్రామంలో శ్రీరుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో శుక్రవారం వైశాఖ మాస పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి శాంతి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మండపాన్ని రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. విశ్వక్సేన పూజ, మాంగల్యధారణ, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వేదాంతం వరప్రసాద్, తూమాటి లక్ష్మీనర్సింహచార్యులు,భక్తులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ

గరిడేపల్లి : అనేక మంది ఆత్మబలిదానాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. మేడే ఉత్సవాలలో భాగంగా సీపీఎం నాయకుడు మేదరమెట్ల సీతరామయ్య జ్ఞాపకార్థం శుక్రవారం మండలంలోని కోనాయిగూడం గ్రామంలో బస్ షెల్టర్ ఏర్పాటుకు పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కే యాకుబ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కార్మిక జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, సీపీఎం కోదాడ పట్టణ కార్యదర్శి ముత్యాలు, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బోయిల్ల నవీన్, బొడ్డుపల్లి వెంకటరమణ, యానాల సోమయ్య, అంబటి భిక్షం, లక్ష్మయ్య, సైదిరెడ్డి, రావులపెంట వెంకన్న, బాషయ్య, వీరయ్య, సైదులు, శంబయ్య తదితరులు ఉన్నారు.

మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్

గరిడేపల్లి : నీళ్లు, నియామకాలు, నిధుల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ మాయమాటలతో తెలంగాణ ప్రజలను పూర్తిగా మోస్తున్నారని చేశారని బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణకు కేసీఆర్ చేసింది శూన్యమేనన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ భరోసా కార్యక్రమానికి 7వ తేదీన మాజీ సీఎం మాయావతి వస్తున్నందున ఆ సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు అమరారపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, నాగార్జున, పెద్దపంగ సురేష్‌బాబు, ప్రేమ్‌కుమార్, పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నవీన్‌కుమార్

అంధత్వ నివారణకే ‘కంటి వెలుగు’



కోదాడరూరల్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



మునగాల : నేలమర్రిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సోమయ్య

కోదాడరూరల్ : తెలంగాణలో అంధత్వ నివారణకే సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నారని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపుడిలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, సర్పంచ్ సురేష్, ఎంపీఓ నాగేశ్వరరావు, అబ్దుల్‌నబీ, తిరపతయ్య, బాబురావు ఉన్నారు.

‘కంటి వెలుగు’ ప్రారంభం

మునగాల : కంటి వెలుగు శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నేలమర్రి సర్పంచ్ జలగం సోమయ్య కోరారు. శుక్రవారం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్లా శ్రీశైలం, రిటైర్డ్ పోస్టుమాస్టర్ ఇంద్రారెడ్డి, క్యాంప్ మేనేజర్ లింగం రామకృష్ణ, శిరీష, కొర్రా లింగయ్య, ఏఎన్‌ఎంలు లలిత, నర్సమ్మ, ఆప్తమాలజిస్ట్ రమేష్, డీఈఓ శైలజ, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, నిర్మల, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.